
శ్రీదేవి ఆర్ట్ కంబైన్స్ వారి
స్వర్గసీమ
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
పి.చంద్రశేఖరరెడ్డి, B.A.
నిర్మాత
పి. కొండారెడ్డి
అన్నపూర్ణ
విడుదల

కథా సంగ్రహం

యశోదకు పెళ్లై పదేళ్లు కావస్తున్నా సంతానంలేదు. బిడ్డలకోసం ఆమె చెయ్యని వ్రతాలు పూజలు లేవు. తన భర్త ప్రసాద్ ఆమెను ఎంత ప్రేమగా చూసుకుంటున్నా కొరత కొరతగానే మిగిలిపోయింది.

వాళ్ళ ప్రక్క పోర్షన్‌లోనే కుటుంబరావూ లక్ష్మీ మగసంతానం కోసం ఐదుమంది ఆడపిల్లల్ని కన్నారు. కుటుంబరావు రమేష్ అనే ధనవంతుని దగ్గర గుమస్తాగా పనిచేస్తున్నాడు.

రమేష్ ప్రఖ్యాత నర్తకి జయంతిని పెళ్ళాడాడు. అతని తల్లి రాజమ్మకు తనకు మనవడు పుట్టాలని ఆశ. జయంతికా కోరికలేదు.

ఇలా వుండగా యశోదా జయంతీలు ఒకేసారి గర్భవతులైనారు. నెలలు నిండాయి. ఇద్దరూ ఒకే ఆస్పత్రిలో ప్రసవించారు. ఇంతలో గాలివాన ముంచుకొచ్చి ఆ ఆసుపత్రి భవనంమీద పిడుగుపడి ఒక వైపు కూలిపోయింది, ఎందరో తల్లీ బిడ్డలతోపాటు, యశోదకు, జయంతికీ పురుడు పోసిన డాక్టరూ నర్సూకూడా చనిపోయారు.

జయంతి తన బిడ్డను పోగొట్టుకుంది. యశోద పండంటి కొడుకుతో ఇంటికి వచ్చింది. కొడుకు పుట్టిన వేళావిశేషంకొద్దీ కోర్టులోవున్న కేసు గెలిచారు. దాంతో కావల్సినంత ఆస్తి వచ్చింది. బస్తీకి కాపురం మార్చి వ్యాపారం చేసుకుంటూ, పసివాడ్ని గారాబంగా పెంచుకుంటూ, ఇల్లే ఒక స్వర్గసీమ చేసుకుని సుఖంగా యశోదా ప్రసాద్‌లు కాపురం చేసుకుంటున్నారు, ఒకనాడు రమేష్ వచ్చాడు. బాబు మీ బిడ్డకాదు మా బిడ్డ అన్నాడు. కావాలంటే కోర్టులో ఋజువులతో సహా నిరూపించి బిడ్డను స్వాధీనం చేసుకుంటానన్నాడు.

కోర్టువారు ఏమని తీర్పు చెప్పారు?

దాని ఫలితమూ పరిణామాలూ ఆ మాతృహృదయాల్ని ఎలా మార్చాయి?

మొదలైన ప్రశ్నలకు సమాధానం వెండితెరమీదచూసి ఆనందించండి.

● పాటలు ●

పాట 1

రచన జాలాది
పాడినవారు : పి. సుశీల

నాడి పట్టుకుంటేనే, వేడి పుట్టుకొచ్చింది
కోడెజోడు గోడిలాగ, ఇల్లెక్కి కూసింది
మందలోడా ! ఓరి మాయలోడా
మావ రా రో : గోవ చిన్నవాడా
రావిచెట్టు నీడకింద మంచమేసి
రాతిరంత నీవూసు నెమరేసి అమ్మో అమ్మమ్మో
ఆశలన్నీ పక్కమీద పోతపోసి
ఆదమరసి కన్నుమూసి నిద్దరోతే
అద్దరేతి రొచ్చాడు అగడాల రాయుడు
అద్దమంటి వళ్ళంతా ముద్దులాడిపోయాడు
అమ్మమ్మో .... ఆఁ .... ఆ .... ఆ ....
యెన్నెలోడురో ఆడు సందమావ
మీగడంటి మనసులోన మునకేసి
పాలకుండ వెన్నెలలో తొరిపేసి – అమ్మో.... ఓయమ్మో
ఏతమేసి సీకటంత తోడేసి – ఏడేడు లోకాల బంధమేసి
పున్నమల్లె నవ్వుతాడు – పువ్వులన్నీ జల్లుతాడు
రావాకు సందులోంచి రాచకాలాడతాడు అమ్మమ్మో
యెన్నెలోడురో ఆడు సందమామ

పాట 2

రచన : ఆత్రేయ
పాడినవారు : యస్. పి: బాలసుబ్రమణ్యం

పీట చెక్కకూ చిట్టిచాపకూ పిల్లలు పుడతారా
పిచ్చిదానా ! ముచ్చటతీరే చిట్కా చెపుతారా
సందె వేళకు జలకమాడి – చలవ మడతల చీరను కట్టి
కురులను దువ్వి విరులను తురిమి – కులుకుతూ నిలవాలి
ప గనికి కోర్కెలు రేపాలి ||పీట చెక్కకూ||
పడకటింటికి విడియంతోటి – ప్రతిరేయీ ఒక తొలిరేయివలె

పడుచుదనాన్ని ముడుపుకట్టుకొని ప్రక్కకు రావాలి
మెల్లగ మెల్లగ అక్కున చేరాలి ॥పేట చెక్కరా॥
కౌగిలింతలో గిలిగింతలలో – యిచ్చి యివ్వక అడిగి అడగక
మత్తెక్కిస్తూ మైమరపిస్తూ హత్తుకుపోవాలి
అప్పుడు అమ్మవు కావాలి ॥పేటచెక్కరా॥

పాట 3 — రచన : జాలాది

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం. పి. సుశీల

అతడు : నీ తడి తడి ఒళ్ళంతా ముడులడిపోతుంటే
నా పొడి పొడి కళ్ళన్నీ నిన్నే పొడుచుకు మేస్తుంటే
ముద్దలా తడిసిన నిన్నూ ముద్దాడాలనివుంది
పిడిసి పిడిసి ఆ వలపంతా ఆరేయాలని వుంది.
ఆమె : నా తడి తడి ఒళ్ళంతా ముడులడిపోతుంటే
నీ పొడి పొడి కళ్ళన్నీ నన్నే పొడుచుకు మేస్తుంటే
హద్దుదాటి పోకుండా నిన్నాపాలని వుంది
సందెపొద్దులా నీలో దాగాలని వుంది
ఆమె ; తెగబడిపోతున్నావు సెగ రగిలిస్తున్నావు
ఎగబాకే పొగలాగ సుడివేస్తున్నావు
ఎందుకు సుడివేసున్నావు – ఏం కావాలి అసలేం కావాలి
అతడు : నీ పిడికెడు గుండెల్లో నే చొచ్చుకు పోవాలి
ఆ ఆశల రాసుల్లో దోచుకుపోవాలి
దోసెడు దోచుకుపోవాలి – ఆ ఆశలో ఆకాశంలో
అదరేతిరయ్యేదాకా ఆగాలనివుంది
నిద్దట్లోకూడా నిన్నే తాగాలనివుంది ॥నీ తడి తడి॥
ఆమె : నాగులేటి వాగల్లే కోడెనాగు పొగరల్లే
బుసలాడి కసిలాగ ఎగబడిపోతుంటే
నా కెదురై వస్తుంటే ఏం చెయ్యాలి – నేనేమైపోవాలి
అతడు ; యేటినీటి మెలికల్లా సుడిపడి తిరగాలి
ఆటు పోటు పరుగుల్లో నురుగై మెదగాలి
నులి నురగై మెదగాలి – ఆ నురగలో పైట చెరుగులో మెరుపల్లే
నీ మేనంతా మెలి తిరిగేస్తాను
పదపల్లే నీ వయస్సంతా పరుచుకుపోతాను ॥నీ తడి తడి॥

పాట 4 రచన : ఆత్రేయ పాడినవారు : పి. సుశీల

దేవుడు తాను ఆడుకునేందుకు – ఆలూమగలను సృష్టించాడు
ఆ యిద్దరు కలిసి ఆడుకునేందుకు – ముద్దుల బిడ్డను యిచ్చాడు
తారంగం తారంగం – తాండవక్రిష్ణా తారంగం
మోసిననాడు తెలియవురా ముద్దు మురిపాలు
కన్ననాడు చూడలేదు ఈ కంటి నవ్వులు
ప్రేమతోటి తినిపించాను గోరుముద్దలు
వాటితోనే పెంచుకున్నా అన్నిప్రాణాలు
ఏనుగొచ్చిందేనుగు .... ఎక్కడికొచ్చిందేనుగు ॥దేవుడుతాను॥
మావూరొచ్చిందేనుగు....మంచినీళ్లు తాగిందేనుగు ॥దేవుడుతాను॥
ఎవ్వరు నీవో ఎవ్వరు నేనో పూర్వజన్మలో
ఎవ్వరి పుణ్యం యిలా పండెనో ఈ జన్మలో
తీరిపోయే మమత కాదది ఈ పుట్టుకతో
మరల నీకే తల్లి నవుతా యిదే తీపితో
తప్పెట్లోయ్ తాళాలోయ్ – దేవుడిగుళ్ళో....బాజాలోయ్ ॥దేవుడుతాను॥

పాట 5 రచన : ఆత్రేయ పాడినవారు : పి. సుశీల

మోగాలి గజ్జెలు ఊగాలి ముజ్జెగాలు
పూయాలి మరల మరల వసంతాలు ॥మోగాలి॥
నీలినీలి మబ్బులకు నెమలి మురిసినట్టుగా
నింగి నుండి హిమగిరికి గంగ దూకినట్టుగా
వరద వచ్చి గోదారి పురకలెత్తినట్టుగా
జోరుగా .... హోరుగా .... హుషారుగా
ఆడాలి ఆనందం పురులు విప్పగా ॥మోగాలి॥
కాలు కదిపి కదంతొక్కి నేను ఆడగా – నేలతల్లి విరియాలి పూలుపూలుగా
పూలగాలి తిరగాలి సుళ్ళుసుళ్ళుగా – కొత్తగా.... మెత్తగా.... గమ్మత్తుగా
పొంగాలి అణువణువు వింత వింతగా ॥మోగాలి॥
రంభా ఊర్వశీ మేనకలందరు కిందికి దిగిరాగా
రాధాక్రిష్ణులు రతీమన్మధులు రసడోలికలూగా
ఝుళ ఝుళ ఝుర్ఝళ ఛళ ఛళ నటరాజ్ తాండవ నృత్యముగా
తక తక తై తక తకధ్ధిమి పార్వతి లాస్యముగా
ఆడగా .... పాడగా .... కొనియాడగా ॥మోగాలి॥

పాట 6

రచన : అప్పలాచార్య

పాడినవారు : రమేష్, వసంత

అతడు : పండగా.... ప్రతి పండగా
ఈ కుటుంబానికొక దండగా
జీతం జానెడు ఖర్చు బారెడు
అమ్మబాబోయ్ బ్రతికే పండగా ॥పండగా॥

ఆమె : ఎన్ని అబద్ధాలాడావో ఆడపిల్లలే పుట్టారు ఈ పాడుపిల్లలే పుట్టారు
అతడు : తోటకూరలా ఎదిగారు నన్నే కూరలా నమిలారు
పీల్చి పిప్పిగా చేశారు.

ఆమె : చాలు చాలులే జోకింగు, పిల్లలందరూ సీయింగూ
అతడు : ఈపిల్లలమూ స్తే షాకింగూ, తల్చుకుంటే తలబ్రేకింగూ ॥పండగా॥
అతడు : సంవత్సరాదితో బిగినింగూ, సంకురాత్రితో ఎన్డింగూ
నడుము పూర్తిగా బెండింగూ

ఆమె : బాకీలన్నీ పెండింగూ. వట్టిచేతులతో స్టాండింగూ
జీవితమంతా వీపింగూ

అతడు : ఎంతో నిన్ను లవ్వింగు, సంసారంమాత్రం బోరింగు
ఆమె : చెయ్యకపోతివి ప్లానింగూ, కొంపముంచితివి డార్లింగూ

పాట 7

రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల

దేవుడు తాను ఆడుకునేందుకు
ఆలూ మగలను సృష్టించాడు
ఆ యిద్దరు కలసి ఆడుకునేందుకు
ముద్దుల బిడ్డను యిచ్చాడు ॥దేవుడు తాను॥

పాలకోసం ఏడ్చిననాడు ఎవరు పలికారు
పడ్డనాడు ఎవరు నీకు ఊత నిచ్చారు
కన్న కడుపుకు తెలుసునా నీ కంటినీరు
ఉన్నవారని నిన్నూ నన్నూ వేరుచేశారు. ॥దేవుడు తాను॥

తారాగణం

శ్రీధర్, ప్రభ, నరసింహరాజు, పండరీబాయి, పద్మాంజలి
అల్లు రామలింగయ్య, బేబి రాణి మరియు మంజుల
గరగ సూర్యనారాయణ, రాధికాకిరణ్, సిద్దేష్, లక్ష్మీకాంతమ్మ
శ్రీరామమూర్తి, శ్యామల, మోదుకూరి సత్యం, బేబి వరలక్ష్మి
భానోజీ, బేబి పద్మజ, ఆనంద్. సుధారాణి

సాంకేతిక నిపుణులు

మాటలు : కొదకండ్ల అప్పలాచార్య, పాటలు : ఆచార్యఆత్రేయ, అప్పలాచార్య, జాలాది, సంగీతం : కె. వి. మహదేవన్, నేపథ్యం : యస్. పి. బాలసుబ్రమణ్యం, పి. సుశీల, రమేష్, వసంత, కళ : పేకేటి రంగా, కూర్పు : నాయని మహేశ్వరరావు, మేకప్ : మోహన్. రామ దాసు, సత్యం, శేఖర్, దుస్తులు : యస్. త్రిమూర్తి, నృత్యం : శ్రీనివాస్, స్టిల్స్ : మోహన్‌జీ జగన్‌జీ, ప్రెస్ పబ్లిసిటీ : అన్నపూర్ణ అడ్వర్టైజర్స్, పబ్లిసిటీ డిజైనర్ : కళామందిర్, సి. నిరంజన్, ప్రెస్ రిలేషన్ : టి. కృష్ణమోహన్, ప్రాసెసింగ్ : శ్రీ సారథీ స్టూడియోస్ హైద్రాబాద్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : పి. రమణారెడ్డి, అసిస్టెంటు డైరెక్టర్సు : సి. కృష్ణ, నాగేంద్రరెడ్డి, విజయభాస్కరరెడ్డి, నిర్మాణ నిర్వహణ : పి. బలరామిరెడ్డి, పి. పరంధామరెడ్డి బి.ఎ. బి.ఎల్, ప్రొడక్షన్ మేనేజర్ పి: వి. కుమార్, సహకార దర్శకత్వం : మన్నె రాధాక్రిష్ణ, ఛాయాగ్రహణ దర్శకత్వం : లక్ష్మణ్‌గోరే.

నిర్మాత :	కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం :
పి. కొండారెడ్డి	పి. చంద్రశేఖరరెడ్డి బి.ఎ.,

శ్రీ పద్మనాభ, విజయవాడ-3.



పి. కొండా రెడ్డి



కె. అప్పలా చార్య



పి. చంద్రశేఖరరెడ్డి B.A.,



కె. వి. మహాదేవన



లక్ష్మణ్ గౌడ్